## ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

ఖలీల్‌వాడి, మార్చి 19 : ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షలు బుధవారంతో ముగిశాయని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు 19,349 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 18,606 మంది హాజరయ్యారని, 743 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు ఈనెల 22తో ముగుస్తాయని తెలిపారు.

## పన్ను చెల్లించకపోతే దుకాణాలు సీజ్ చేస్తాం

- మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

కంఠేశ్వర్, మార్చి 19 : పెండింగ్‌లో ఉన్న పన్ను చెల్లించకపోతే దుకాణాలను సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ ఎదురుగా ఆస్తి పన్ను భారీగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య దుకాణాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఆస్తి పన్ను కట్టాలని చెప్పినా పట్టించుకోని పలు దుకాణాలు, ఇండ్ల యజమానులకు నోటీసులు అందజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జైలు శిక్ష

వినాయక్‌నగర్, మార్చి 19 : జిల్లాకేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 13 మంది వాహనదారులపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపారు. పట్టుబడిన వారికి సీఐ ప్రసాద్ బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ మార్నింగ్ కోర్టులో హాజరుపర్చగా నలుగురికి రెండు రోజుల చొప్పున జైలుశిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహన్ తీర్పు చెప్పినట్లు వెల్లడించారు. మిగతా 9 మందికి రూ.13,500 జరిమానా విధించినట్లు చెప్పారు.

## అన్నదమ్ముల ఘర్షణ.. చికిత్స పొందుతూ ఒకరి మృతి

పొతంగల్, మార్చి 19 : ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన పొతంగల్‌లో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 17న రాత్రి అన్నదమ్ములు శేఖర్, అజయ్ గొడవపడ్డారు. అజయ్‌కు తీవ్రగాయాలు కావడంతో నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## ఇందల్వాయి బస్టాండ్‌లో అపస్మారక స్థితిలో వ్యక్తి

- దవాఖానకు తరలిస్తుండగా మృతి

ఇందల్వాయి, మార్చి 19 : ఇందల్వాయి బస్టాండ్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న మగ వ్యక్తిని స్థానికులు బుధవారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సదరు వ్యక్తిని ప్రశ్నించారు. ఒంగోలు అని చెప్పాడని, తెలుపు గడ్డం ఉన్నదని, తెలుపు రంగు చొక్కా ధరించాడని తెలిపారు. ప్రభుత్వ దవాఖానకు తరలించగా ఒంటి గంట సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సంబంధీకులు 8712659854, 8712659851 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

## మద్యం మత్తులో యువకుడి న్యూసెన్స్

- నాలుగు రోజుల జైలు శిక్ష

వినాయక్‌నగర్, మార్చి 19 : నగరంలోని వినాయకనగర్‌లో మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన ఓ యువకుడికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు నాలుగో టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. రాహుల్‌సింగ్ మద్యం మత్తులో రుక్మిణి చాంబర్ వద్ద, పోలీస్‌స్టేషన్‌లో గట్టిగా అరుస్తూ న్యూసెన్స్ చేయడంతో కేసు నమోదు చేసి, బుధవారం కోర్టులో హాజరుపర్చగా జైలు శిక్ష విధించారని తెలిపారు.

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- లింగాపూర్ వాగు నుంచి వారం రోజులుగా తరలిస్తున్న వైనం
- పట్టించుకోని అధికారులు

ఇందల్వాయి, మార్చి 19 : మండలంలోని లింగాపూర్ వాగు నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నది. పొక్లెయిన్ ద్వారా భారీగా ఇసుకను ట్రాక్టర్లలో నింపి తరలిస్తున్నారు. వ్యాపారులు అక్రమంగా ఇసుకను తరలించి వేరే ప్రాంతాల్లో డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఇసుకను తరలించడం ద్వారా భూగర్భజలాలు తగ్గుతున్నాయని తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండానే ఇసుకను రవాణా చేస్తున్నా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని తండావాసులు ఆరోపిస్తున్నారు.



లింగాపూర్ వాగులో పొక్లెయిన్, ట్రాక్టర్లు

### ప్రభుత్వ పనుల కోసం పర్మిషన్.. తరలింపు మాత్రం మహారాష్ట్రకు

పొతంగల్, మార్చి 19 : మండలంలోని మంజీరా పరీవాహక ప్రాంతం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను స్థానికులు బుధవారం పట్టుకొని రెవెన్యూ శాఖ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ పనుల కోసం అనుమతి తీసుకొని, ఇతర రాష్ట్రాలకు ఇసుకను తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వే బిల్లులు కొంత మేరకు తీసుకుని అనేక ట్రిప్పులు రవాణా చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.

## నగరంలో సీపీ అర్ధరాత్రి తనిఖీలు



ఆటోడ్రైవర్లతో మాట్లాడుతున్న సీపీ సాయిచైతన్య

వినాయక్‌నగర్, మార్చి 19 : నగరంలోని పలు ప్రాంతాల్లో నిజామాబాద్ సీపీ సాయిచైతన్య మంగళవారం అర్ధరాత్రి అనంతరం విస్తృతంగా పర్యటించారు. బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ప్లాట్‌ఫాంపై నిద్రిస్తున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏ ప్రాంతానికి చెందిన వారు, ఇక్కడికి ఎందుకు వచ్చారు తదితర విషయాలపై ఆరా తీశారు. అర్ధరాత్రి ఆటోలు నడుపుతున్నవారితో మాట్లాడి, వాహన ధ్రువపత్రాలు తనిఖీ చేశారు. పలు ప్రాంతాల్లో పర్యటించి, పోలీస్ పికెట్‌ను పరిశీలించారు. రోడ్లపై అకారణంగా తిరుగుతున్న యువతతో మాట్లాడి, పలు సూచనలు చేశారు.

## 'టీయూకు బస్సుల సంఖ్య పెంచాలి'

డిచ్‌పల్లి, మార్చి 19 : తెలంగాణ యూనివర్సిటీకి వచ్చే బస్సుల సంఖ్య పెంచాలని డిపో మేనేజర్‌కు ఏబీవీపీ – టీయూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అమృత్‌చారి మాట్లాడుతూ.. విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ఉన్నాయని, ఎక్కువ సంఖ్యలో బస్సులు లేకపోవడంతో సకాలంలో పరీక్షలకు హాజరుకాలేకపోతున్నారని పేర్కొన్నారు. టీయూకి మూడు ట్రిప్పులు నడపాలని కోరారు.

## రేపటి నుంచి పదోతరగతి పరీక్షలు

ఖలీల్‌వాడి, మార్చి 19 : జిల్లాలో శుక్రవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానున్నట్లు డీఈవో అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని, నిర్ణీత సమయం కన్నా ముందే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని, సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని సూచించారు. పాఠశాల యూనిఫాం వేసుకుంటే కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టంచేశారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఫైల్ అందజేత



సర్టిఫికెట్ ఫైల్స్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

సారంగాపూర్/ రుద్రూర్, మార్చి 19 : రూరల్ మండలంలోని సారంగాపూర్ జడ్పీహైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు బుధవారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా భారత జాగృతి సంస్థ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ఫైల్స్‌ను హెచ్‌ఎం సల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు అందజేశారు. రుద్రూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ అధ్యక్షుడు కేవీ మోహన్, కెనరాబ్యాంక్ (బోధన్ బ్రాంచ్) మేనేజర్ సునీల్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. 8,9,10 తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలతోపాటు స్టేషనరీ పంపిణీ చేశారు.

## సంక్షిప్తంగా..

- **ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం** - సుభాష్‌నగర్, మార్చి 19 : నగరంలోని ఏసీపీ కార్యాలయం ఎదురుగా ఎల్లమ్మగుట్ట రెడ్డీస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి బుధవారం ప్రారంభించి, యువతకు కిట్స్ అందజేశారు. కంప్యూటర్ కోర్సులు, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ ఉచితంగా అందజేస్తున్నారని, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
- **టీయూలో క్రీడాపోటీలు ప్రారంభం** - డిచ్‌పల్లి, మార్చి 19 : టీయూ యాన్యువల్ డే –2025 స్పోర్ట్స్ మీట్‌ను వీసీ యాదగిరిరావు బుధవారం ప్రారంభించారు. ఈనెల 29వరకు పోటీలు కొనసాగుతాయని తెలిపారు.
- **ఆచార్య కనకయ్యకు మడుపు కులశేఖరరావు పురస్కారం** - డిచ్‌పల్లి, మార్చి 19 : తెలంగాణ సారస్వత పరిషత్ –హైదరాబాద్ వారు నిర్వహించిన 'ధర్మనిధి సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం'లో తెలంగాణ యూనివర్సిటీ తెలుగు ఆచార్యుడు కనకయ్య ఆచార్య మడుపు కులశేఖరరావు పురస్కారాన్ని బుధవారం ప్రదానం చేశారు.
- **శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత** - కోటగిరి, మార్చి 19 : మండలకేంద్రంలో హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ – హైదరాబాద్ ఆధ్వర్యంలో 45 రోజులగా డ్రాయింగ్ శిక్షణ పొందిన 30 మంది విద్యార్థులకు ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాసరావు బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతి, రమేశ్ పాల్గొన్నారు.
- **రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా చర్యలు తీసుకోవాలి** - డిచ్‌పల్లి, మార్చి 19 : రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖిల్లా డిచ్‌పల్లి చేయూత సంఘం సభ్యులు సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, సీఈవో కిషన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. రోడ్లపైన వడ్లు, మక్కలు ఆరబెట్టడంతో ప్రమాదాల బారిన పడి ప్రతిఏటా వాహనదారులు మృతిచెందుతున్నారని పేర్కొన్నారు.

## కలెక్టరేట్ వద్ద భద్రత పెంపు

కంఠేశ్వర్, మార్చి 19 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. మంగళవారం అంగన్‌వాడీ ఉద్యోగుల కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న విషయం తెలిసిందే. బుధవారం ఆశావర్కర్ల కలెక్టరేట్ ముట్టడి ఉందన్న సమాచారం నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ధర్నాచౌక్ వద్దనే ధర్నా చేసుకోవాలని పోలీసులు ఆశావర్కర్లకు సూచించినట్లు సమాచారం.

## పాలియేటివ్ కేర్ సెంటర్ తనిఖీ

ఖలీల్‌వాడి, మార్చి 19 : జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ ఆవరణలో సేవలందిస్తున్న పాలియేటివ్ కేర్ సెంటర్, లెప్రసీ ట్రీట్‌మెంట్ వార్డును డీఎంహెచ్‌వో రాజశ్రీ బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న మందులపై ఆరా తీశారు. రికార్డులు, రిపోర్టులను సక్రమంగా నిర్వహించాలని, కుష్టువ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకుండా చికిత్స అందించాలని సిబ్బందికి సూచించారు.

## డిచ్‌పల్లిలో గ్రంథాలయం..

డిచ్‌పల్లి, మార్చి 19 : మండలకేంద్రంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. అసంపూర్తిగా ఉన్న టాయిలెట్ల నిర్మాణ పనులు పూర్తి చేయించాలని, గ్రామ పంచాయతీ సహకారంతో గ్రంథాలయంలో నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఆయన వెంట గ్రంథాలయ శాఖ చైర్‌పర్సన్ వాణి, రామాలయ చైర్మన్ జంపుం శాంతయ్య, అంబదాస్ తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ సిబ్బందికి ఏడునెలలుగా అందని వేతనాలు

డిచ్‌పల్లి, మార్చి 19 : మండలంలోని 34 గ్రామాలకు మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ నుంచి పైప్‌లైన్లకు నీరు సరఫరా చేసే ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లకు ఏడు నెలలుగా వేతనాలు అందడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏజెన్సీలకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో వారు సిబ్బందికి జీతాలు అందించడం లేదు. త్వరగా వేతనాలు అందకపోతే ఆందోళనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నిస్తే వేధింపులకు గురిచేస్తారని ఆరోపిస్తున్నారు.

## 'ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన తెలంగాణ బడ్జెట్'



సమావేశంలో మాట్లాడుతున్న వి. ప్రభాకర్

సిరికొండ, మార్చి 19 : తెలంగాణ బడ్జెట్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, వ్యవసాయ రంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నదని, వైద్యంలో నిధుల కోత పెట్టిందని, వ్యవసాయ కూలీలపై నిధుల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు వి.ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ బడ్జెట్ రాష్ట్ర ప్రజల మోచేతికి బెల్లం పెట్టినట్లు ఉన్నదని ఎద్దేవా చేశారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో బుధవారం నిర్వహించిన పార్టీ డివిజన్ కమిటీ సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ... అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయ రంగం ప్రధానమైందంటూనే బడ్జెట్‌లో మాత్రం నిర్లక్ష్యం వహించిందన్నారు.

## 'సిరి లేఖలు' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో అశోక్

సుభాష్‌నగర్, మార్చి 19 : సిర్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రచించిన లేఖల సంకలనం సిరి లేఖలు పుస్తకాన్ని డీఈవో అశోక్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. హెచ్‌ఎం సత్యనారాయణ, కాసర్ల నరేశ్‌రావు, చింతల శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో స్టాఫ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన ఎం.శ్రీనివాస్ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందాడు. కారుణ్య నియామకం కింద అతడి స్థానంలో భార్య రాజేశ్వరికి బుధవారం ఉద్యోగావకాశం కల్పించారు. ఆమెకు అధ్యక్షుడు కుంట రమేశ్‌రెడ్డి బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు.

– ఖలీల్‌వాడి, మార్చి 19



బోధన, పరిశోధనరంగంలో కృషిచేస్తున్న టీయూ హిందీ విభాగం చైర్మన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జమీల్ అహ్మద్‌కు ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ అండ్ ఎకనామిక్ రిఫార్మ్స్ – బెంగళూరు సంస్థ ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును అందజేసింది. ఆయనను టీయూ వీసీ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, ప్రొఫెసర్లు బుధవారం అభినందిచారు.

– డిచ్‌పల్లి, మార్చి 19



వనపర్తి జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్ –14 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు ఆదిలాబాద్‌పై 2–0 తేడాతో గెలుపొందింది. చాంపియన్‌గా నిలిచి, జాతీయస్థాయికి ఎంపికైన వారిని డీఈవో అశోక్, డీసీఈబీ సెక్రటరీ సీతయ్య, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ నాగమణి, గోపి (పీడీ), వెంకటేశ్వరరావు (పీడీ) బుధవారం అభినందించారు.

– కంఠేశ్వర్, మార్చి 19

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Chiliveri Savitha** W/o Chiliveri Ramesh, Age 44 Yrs, Occ:Business, R/o H.No.11-112/1/D, Bheemgal Town and Mandal, Nizamabad District mortgage of the schedule referred property of **Chiliveri Ramesh** (Co-Borrower). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

The Open Place lies in Survey No.138 /అ/ 3 and in 9th Block, property situated at Bheemgal town and Mandal District Nizamabad, Municipal Bheemgal, Mandal Parishad Bheemgal, District and Zilla Parishad: Nizamabad, Registration District Nizamabad and Registration Sub District Bheemgal

**Under Gift Deed Area**

**Admeasuring total site area:** 10,890 Sq.Fts or 1210.00 Sq. Yds or 1012.08 Sq.Mtrs

**As Bounded by:** North: Land of Dayya Linganna and others, South:: Bheemgal to Armoor Main Road (R&B), East: Land of Bodire Narsaiah, West : Land of Neelam Rajanna

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my Client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Ketavath Chandrakala W/o Ketavath Mothilal, Aged 47 Yrs, Occ:Business, R/o H.No.5-7-624/16, Doctor Street 1, Khaleelwadi, Nizamabad mortgage of the schedule referred property of **Ketavath Chandrakala & Ketavath Mothilal** (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE PROPERTY**

The Existing Open Place bearing Municipal No.5-7-624/16, situated at Station Road, Khaleelwadi, Nizamabad admeasuring 337.77 Sq. Yards or 282.40 Sq.Mtrs within the Municipal limits of Nizamabad, Regn.Sub dist and Regn. Dist Nizamabad

**Bounded as below :** North : House of Dr.P.B.Krishna Murthy (Chinna) , South : House of Dr.P.G.Krishna Murhty (Pedda) East : 30-0" wide road, West : Parvathi Apartments

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Mohammed Irfan Khan** S/o Mohammed Moin Khan, Age 24 Yrs, Occ:Business, R/o H.No.5-145/53, Makloor (V&M) Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Mohammed Moin Khan** (Co-Borrower). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing Tin Shed Roofed House with Part of Open Place, bearing Part of G.P.Nos. (5-145/53) Assessment No.794 situated at Makloor Village Makloor Mandal, Nizamabad District within the Gram Panchayat limits of Makloor Village, Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad

**Total Area 221.77 Sq.Yds or 185.42 Sq.Mtrs**

Tin Shed Roofed Plinth Area 454.00 Sq.fts 10'-0" Common Open Place Area 88.88 Sq.Yds

**As Bounded by :**North : Schedule – B allotted to Second Party of Part of Open Place of Sri Abdul Raheem,South : House of Ahmed Pasha,East : R&B Road (Krishnagar to Makloor),West : Land of Rajanna

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

## చెక్ పోస్టు తనిఖీ

నవీపేట,మార్చి 19: మండలంలోని యంచ వద్ద పోలీస్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును నిజామాబాద్ ఏసీపీ వెంకట్ రాజారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెక్ పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు. అంతకు ముందు నవీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసినట్లు ఎస్సై వినయ్ తెలిపారు. మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేసినట్లు చెప్పారు.

## మొక్కలు ఎండిపోకుండా చూడాలి



పల్లెప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్‌రావు

మాక్లూర్, మార్చి 19: పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీరు సక్రమంగా అందిస్తూ అవి ఎండిపోకుండా చూడాలని డీపీవో శ్రీనివాస్‌రావు సూచించారు. నందిపేట్ మండలంలోని ఆంధ్రనగర్‌లో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్డు, వైకుంఠ ధామాలను పరిశీలించారు. ఆర్మూర్ డీఎల్‌పీవో శివకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటిన విద్యుత్ ఉద్యోగుల జేఏసీ



ఫ్యాన్లను అందజేస్తున్న విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు

మాక్లూర్/కంఠేశ్వర్, మార్చి19: దాస్‌నగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలకు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు 20 ఫ్యాన్లను బుధవారం అందజేసి దాతృత్వాన్ని చాటారు. గదుల్లో ఫ్యాన్లు లేవని గుర్తించి వాటిని అందజేశామని జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ తెలిపారు. 1104 యూనియన్ కంపెనీ ప్రెసిడెంట్ రఘునందన్, 327 యూనియన్ జిల్లా కార్యదర్శి పి.గంగాధర్, కో–కన్వీనర్ తోట రాజశేఖర్, జేఏసీ నాయకులు బాలేశ్‌కుమార్, సురేశ్ కుమార్, గంగారాంనాయక్, నాంపల్లి మల్లేశ్, మన్మోహన్, చంద్రశేఖర్, రాజేందర్, వేణుగోపాల్, నవీన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.



బోధన్ పట్టణంలోని తట్టికోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించారు. హెచ్‌ఎం కిశోర్ కుమార్, ఎన్నిసాల్ కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో దేశ్‌పాండే మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాయాలన్నారు. పాఠశాలను దత్తత తీసుకున్న ఆ సంస్థ సీఈవో పాఠశాలలోని 8,9వ తరగతి విద్యార్థులకు రోబోటిక్ శిక్షణ ఇచ్చారు. రోబోటిక్ సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. సీఎస్‌ఆర్ సాయా గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – బోధన్, మార్చి 19

## రెవెన్యూ ఉద్యోగులపై ఆరోపణలు చేస్తూ ఆడియో వైరల్

బోధన్, మార్చి 19: ఇసుక అక్రమ రవాణాలో రెవెన్యూ ఉద్యోగుల పాత్రపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలకు ఊతమిచ్చేలా బోధన్ మండలానికి చెందిన ఒక రెవెన్యూ ఉద్యోగికి, ఇసుక అక్రమ రవాణాదారుడికి మధ్య కొంత కాలం క్రితం సెల్‌ఫోన్‌లో జరిగిన సంభాషణ లీకయింది. ఈ ఆడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈ ఆడియోలో ఉన్న సంభాషణ ప్రకారం.. బోధన్ మండలంలో రెవెన్యూశాఖలో ఆర్ఐ స్థాయిలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఇసుకను టిప్పర్ల ద్వారా అక్రమంగా రవాణాచేసే వ్యక్తికి ఫోన్‌చేసి 'ఈ రోజు మా ఆఫీసర్లు ఎవరూ లేరు. కొప్పర్గలో ఉన్న ఇసుకను నీవు రాత్రి ట్రాన్స్‌పోర్టు చేసుకో.. మా వాళ్లను కూడా అక్కడ ఉండవద్దని చెప్పా' అని పేర్కొన్నాడు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నందుకు అజీజ్‌కు చెందిన టీజీ 16యూబీ 9892 నంబర్ కలిగిన టిప్పర్‌ను రెవెన్యూ అధికారులు ఇటీవల పట్టుకున్నారు.

### రెవెన్యూ సిబ్బందిపై ఆరోపణల్లో వాస్తవం లేదు

రెవెన్యూ సిబ్బందిపై ఆరోపణలు చేస్తున్న అజీజ్ ఇసుక టిప్పర్ వేబిల్లులో తేదీని మార్చి చీటింగ్‌కు పాల్పడినట్లు విచారణలో తేలడంతో అతనిపై, టిప్పర్ యజమానిపై కేసు నమోదుచేశామని బోధన్ తహసీల్దార్ విఠల్ విలేకరులకు తెలిపారు. అజీజ్ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుంటాడని, గతంలో ఆయనపై కేసులు నమోదయ్యాయని అన్నారు. తాజాగా, దొంగ వేబిల్లుపై ఇసుక రవాణా చేస్తుండగా టిప్పర్‌ను సీజ్ చేశామన్నారు. అజీజ్‌పైనా, టిప్పర్ యజమానిపైనా కేసు నమోదుచేశామన్నారు. అనేకసార్లు అక్రమ ఇసుక రవాణాలో అతను పట్టుబడటంతో తాను ఇక అక్రమ ఇసుక దందా చేయనని అతనితో రూ.50 విలువ కలిగిన బాండ్‌పై గతంలో తాము రాయించుకున్నామని అన్నారు. ప్రస్తుతం కేసు నమోదుకావడంతో రెవెన్యూ సిబ్బందిపై ఆరోపణలు చేస్తున్నాడని తహసీల్దార్ తెలిపారు.

## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

బాల్కొండ/మాక్లూర్, మార్చి 19: ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బాల్కొండ ఎంఈవో బట్టు రాజేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండ మండలం నుంచి 564 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందులో 376 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, 108 ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. బాల్కొండలోని జడ్పీహెచ్‌ఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కిసాన్‌నగర్‌లోని జడ్పీహెచ్‌ఎస్ పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మాక్లూర్ మండలంలో పరీక్షలకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీచంద్రహైస్కూల్, మదనపల్లి, మానిక్‌బండార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 645 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

## సంత వేలం వాయిదా

బాల్కొండ, మార్చి 19: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం వార సంతకు వేలం నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర రానందున సోమవారానికి వాయిదా వేసినట్లు మండల అధికారులు తెలిపారు. రూ.3,51,000 ల వద్ద వేలం ఆగిపోయినట్లు తెలిపారు.

## పన్నుల వసూలుకు స్పెషల్‌డ్రైవ్

మోర్తాడ్, మార్చి19: పన్నుల వసూళ్ల కోసం శెట్‌పల్లి గ్రామంలో ఎంపీవో శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం జీపీ కార్యదర్శులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఒక్కరోజే స్పెషల్‌డ్రైవ్‌లో శెట్‌పల్లి గ్రామంలో రూ.45,124, మండలంలో మొత్తం రూ.లక్ష 87వేల 540 వసూలైనట్లు ఎంపీవో తెలిపారు.

## వరదకాలువ గేట్ల మూసివేత

మోర్తాడ్, మార్చి19: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం వరద కాలువ గేట్లను మూసివేసి నీటివిడుదలను నిలిపివేసినట్లు ఎస్సారెస్పీ ఏఈ కొత్తరవి తెలిపారు. శనివారం వరద కాలువకు నీటివిడుదలను ప్రారంభించగా బుధవారం నిలిపివేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువకు ఐదు వేల క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 250 క్యూసెక్కులు, అలీసాగర్ ఎత్తిపోతలకు 540 క్యూసెక్కులు, గుత్ప ఎత్తిపోతలకు 405 క్యూ సెక్కులు, సరస్వతీ కాలువకు 500 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూ సెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు(80.5టీఎంసీలు) కాగా, ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 1069.60 అడుగుల(22.564టీఎంసీల) నీరు నిలువ ఉంది.

## ధర్మశాల నిర్మాణానికి భూమిపూజ

మోర్తాడ్, మార్చి19: శెట్‌పల్లి శివాలయంలో నూతన ధర్మశాల నిర్మాణ పనులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గడ్డం అనిల్, రంజిత్, దేవేందర్, నవీన్, శ్రీనివాస్, గంగాధర్, లింగారెడ్డి, నర్సయ్య, నవీన్, లింబన్న, సత్యం, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగోన్నతిపై వెళ్తున్న ఉద్యోగికి సన్మానం

శక్కర్‌నగర్, మార్చి 19: బోధన్ పట్టణంలోని ఉప విద్యాధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ జూనియర్ అసిస్టెంట్‌గా బదిలీపై వెళ్తున్న సూరజ్‌ను బోధన్ ఉప విద్యాధికారి కార్యాలయంలో బుధవారం సన్మానించారు. ఎంఈవో నాగయ్య , హెచ్‌ఎం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్**

**PASSPORT MISSING**

★I. NUKALA MADHU S/o NUKALA NARSAIAH R/o H.No: 6-59, Vill & Mdl: Kammarpally, Dist Nizamabad, T.S నా యొక్క పాస్‌పోర్ట్ నెం .S1975929 గలది. తేది 27-02-2025 రోజున ఆర్మూర్ నుండి కమ్మర్‌పల్లి బస్టాండ్‌కు RTC బస్‌లో వెళ్లుతున్నప్పుడు పడిపోయినది. ఎవరికైన దొరికినచో సం|| సెల్: 9392623274.

NTZ- 338542

**BUILDING FOR SALE**

★New RCC Building 2BHK ,H:No 4-2-21 built in 484Sq.yard plot for Sale @ 70 Lakhs, near :DSP Office, Opp: Vani Vidyanikethan School, Shakar Nagar, Bodhan, Mob: 9960996111. Gulf NRI's , Employees, Business person can contact directly.

NTZ-338564

**WANTED**

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-330663-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

వేల్పూర్, మార్చి 19: కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మాజీ ఐఏఎస్ చిరంజీవి అన్నారు. బుధవారం మోతె ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగానన్నారు. టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తానని ప్రకటించారు. అధిక మార్కులు సాధించిన వారికి మొదటి బహుమతిగా రూ.15 వేలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.10వేల నగదు అందజేస్తానన్నారు. అనంతరం చిరంజీవిని ఉపాధ్యాయులు సన్మానించారు.

## పెరిగిన కరువు భత్యం అందజేయాలి

శక్కర్‌నగర్, మార్చి 19: 1994లో పెంచిన కరువు భత్యంను వెంటనే అమలు చేయాలని తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ డిమాండ్ చేశారు. బుధవారం బోధన్‌లోని సరస్వతీ నగర్‌లో బీడీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పోరాటాలు చేసిన ఫలితంగా కరువు భత్యం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కరువు భత్యం అమలు చేయని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు నాగేశ్వర్, గంగామణి, నాగమణి, యాదమ్మ, రేఖ, అనిత, అనసూయ, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హామీని మరిచిన ప్రభుత్వం

భీమ్‌గల్, మార్చి19: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు సరిపోవని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్క జనార్దన్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ఇపుడు తక్కువ నిధులు కేటాయించారని అన్నారు. గతేడాది కంటే 0.20 శాతం నిధులు తగ్గించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా 15శాతం కేటాయించాలన్నారు.

## సహాయక ఉపకరణాలు అందజేత

ఏర్గట్ల, మార్చి 19: నిజామాబాద్‌లో ఈనెల 17న నిర్వహించిన అలింకో క్యాంప్‌లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సహాయక ఉపకరణాలను అందజేశారు. వాటిని ఏర్గట్ల మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో విద్యార్థులకు ఎంఈవో అనంద్‌రావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం కృష్ణాచారి బుధవారం అందజేశారని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉదయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నారాయణ, యూటీఎఫ్ స్టేట్ సెక్రటరీ సత్యానంద్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాజశేఖర్, గంగప్రసాద్, భువన పాల్గొన్నారు.

## బావిలో పడి ఒకరి మృతి

ఎడపల్లి, మార్చి 19: మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. బుధవారం ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఠానాకలాన్ గ్రామానికి చెందిన గొలేడి శ్రీనివాస్ (42) హోమ్ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాల కృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడ్డాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. విషయాన్ని గమనించిన మృతుడి బంధువు మంజుల మృతుడి కుటుంబ సభ్యులకు తెలిపింది. మృతుడి తల్లి బాలవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

రెంజల్, మార్చి 19: మండలం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై సాయన్న బుధవారం తెలిపారు. నీలా వైపు నుంచి తాడ్‌బిలోలి మీదుగా నవీపేట్ మండలం గుండా నిజామాబాద్‌కు అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. టిప్పర్ పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.